


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




శనివారం 22 ఆగష్టు 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 3

# ఆటో కార్మికుల హామీలను అమలు చేయాలి

**-ఈ నెల 24న ఆటో కార్మికుల బంద్‌కు మద్దతు -**
**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి**

భానుపురి /సూర్యాపేట టౌన్

ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ నెల 24న నిర్వహించనున్న ఆటో కార్మికుల బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యానికి ఈ-ఆటోలను అందించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని అన్నారు . ఆటో రవాణా రంగ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలను పెంచాలని కోరారు.ఓలా, ఉబర్, రాపిడో వంటి ప్రైవేట్ యాప్‌లకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం స్వయంగా ప్రత్యేక యాప్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. అక్రమంగా యాప్‌ల ద్వారా నడుస్తున్న ద్విచక్ర వాహనాలను నియంత్రించి ఆటో కార్మికులకు న్యాయం చేయాలన్నారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని, ప్రజలకు నిత్యం రవాణా సౌకర్యం కల్పించే ఆటో డ్రైవర్లకు ఈ-చలాన్ల నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. జీవో నంబర్ 263లో పేర్కొన్న మిగిలిన ఆటోలను వెంటనే అందించాలని, హైదరాబాద్ నగరంలో ఇతర జిల్లాల నుంచి వచ్చి అక్రమంగా నడుస్తున్న ఆటోలను నియంత్రించాలని అన్నారు. వాహన సారథి ద్వారా ఆటో డ్రైవింగ్ లైసెన్స్ విధానాన్ని కొనసాగించాలని, రవాణా వాహనాలకు రేడియం స్టిక్కర్ల విషయంలో జీవో ఎంఎస్ నంబర్ 60 ప్రకారం ఆటోలకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిగ్ ప్లాట్‌ఫామ్, యాప్ ఆధారిత సోషల్ సెక్యూరిటీ బోర్డులో ఆటో, క్యాబ్ కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. ఆటో కార్మికులకు ప్రమాద బీమా కొనసాగించడంతో పాటు సాధారణ మరణాలకు కూడా బీమా వర్తింపజేయాలని కోరారు. 50 సంవత్సరాలు పూర్తయిన ఆటో కార్మికు లకు పెన్షన్ అందించాలని, ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని జగదీష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 24న నిర్వహించనున్న బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుర్రి సైదులు, ప్రధాన కార్యదర్శి ఎస్ . కే అహ్మద్, పట్టణ అధ్యక్షులు ఖుషి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు గుండె వెంకన్న, సుందరయ్య నగర్ నరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాళ్ళ లింగయ్య, మట్టయ్య, రాపర్తి రాజు, ఎన్. వెంకన్న, రుద్ర నర్సింహా, బాబా, బొడ్డు సురేష్, కర్ణాకర్, ఏరియా హాస్పిటల్ అడ్డా సభ్యులు లింగమల్లు, చింతల వెంకయ్య , చింతల నాని, సంతు, మల్లేష్ అనాజిపురం అడ్డా యూసఫ్, మాంగళ్య అడ్డ వెంకన్న, శంకర్, రఫీ, దుర్గం అంజి, డి మార్ట్ వెంకన్న, రాజకుమార్, ముల్కపల్లి సైదులు, సుందరయ్య నగర్ ఆనంద్, కిషన్, రామకృష్ణ, పోస్ట్ ఆఫీస్ విరయ్య, రాజీవ్ నగర్ అడ్డా అధ్యక్షులు సొందుమియా, నాని, బైపాస్ శ్రీనివాస్ , మల్లేష్ , వేణు మిగతా ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు.



## బుల్లెట్ ట్రైన్ వచ్చేంత వరకు పోరాటం ఆగదు

**-మాజీ మార్కెట్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా**



భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేటకు బులెట్ ట్రైన్ వచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని మాజీ మార్కెట్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద బుల్లెట్ ట్రైన్ కోసం రిలే నిరాహార దీక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ ఏర్పాటు చేయడం వల్ల జిల్లా ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు వ్యాపార, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఎన్నో ఏళ్లుగా సూర్యాపేట ప్రజలు రైలుమార్గం కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం గుర్తించి బుల్లెట్ ట్రైన్ మార్గం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు.సూర్యాపేటకు రైలు వచ్చే వరకు ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, రైలుమార్గం సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, డిసిసి కార్యదర్శి నేరెళ్ల మధు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషి మాత ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు





భానుపురి /సూర్యాపేట కల్చరల్

శ్రావణమాసం రెండవ శుక్రవారం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఇ రువంటి శివరామకృష్ణ శర్మ తెల్లవారుజామునే శ్రీ సంతోషిమాతకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. భక్తులు సమర్పించిన పట్టు వస్త్రములు అమ్మవారికి అలంకరించి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్రంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సంతోషిమాత ఉద్యాపన వ్రతం నిర్వహించారు. 2 వ శుక్రవారం సందర్భముగా వరలక్ష్మి వ్రతం 2 బ్యాచులుగా నిర్వహించారు.అమ్మవారికి వడిబియ్యం పోశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకొని చీరలు రవికలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారినీ ప్రత్యేక ఊయలలో పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం వేళ వైభవలక్ష్మి వ్రతము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్త అధ్యక్షులు బ్రాహ్మం0డ్లపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ , నరేంద్రుని విద్యాసాగర్ రావు,సోమ శ్రీశైలం బేలిదే అశోక్ ,తాళ్లపల్లి రామయ్య, బ్రాహ్మణపల్లి బాల చంద్రుడు, ముదిరెడ్డి లింగ రెడ్డి బ్రాహ్మణపల్లి శివప్రసాద్ , దేవర శెట్టి సోమయ్య, వందనపు వెంకటేశ్వర్లు నూకా రవి శంకర్ దేవాలయ అర్చకులు బట్టార వంశీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పల లలిత ఆనంద్ తదితరులు పాల్గొన్నారు..





# మోతే మండలంలో దంపతుల హత్య కేసులో నిందితుడిపై చర్యలు

-ప్రధాన నిందితుడు పోలీస్ కానిస్టేబుల్ మహమ్మద్ షరీఫ్ పోలీస్ ఉద్యోగం నుండి డిస్మిస్.

భానుపురి/మోతే

సూర్యాపేట జిల్లా మోతే మండల కేంద్రంలో సంచలనం సృష్టించిన భార్యాభర్తల హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న పోలీస్ కానిస్టేబుల్ మహమ్మద్ షరీఫ్‌ను పోలీస్ ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగిస్తూ (డిస్మిస్) జిల్లా ఎస్పీ నరసింహ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మోతే మండల కేంద్రంలోని ఒక వ్యవసాయ భూమిలో పాతిపెట్టిన భార్యాభర్తల మృతదేహాల ఘటనపై మోతే పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో అత్యంత వేగంగా దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, పక్కా సమాచారంతో కేవలం 24 గంటల వ్యవధిలోనే నేరానికి పాల్పడిన నిందితులను పట్టుకుని, వారిని రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఈ దారుణ హత్య ఉదంతంలో



మోతే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వ హిస్తున్న మహమ్మద్ షరీఫ్ ప్రధాన నిందితుడిగా తేల డం, అతను ప్రస్తుతం రిమాండ్‌లో ఉండడంతో ఈ విషయాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించింది. చట్టాన్ని రక్షించాల్సిన స్థానంలో ఉండి ఇటువంటి ఘాతుకానికి ఒడిగట్టడం తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యంగా భావిస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు సదరు కానిస్టేబుల్‌ను ఉద్యోగం నుండి తొలగిస్తూ తక్షణ ఆదేశాలు జారీ చేశారు.- కేసులో ఎస్సీ , ఎస్టీ అట్రాసిటి సెక్షన్ లు పెట్టడం జరిగినది.డిఎస్పీ నీ కేసు దర్యాప్తు అధికారిగా నియమించాం.కేసులో త్వరగా తీర్పు రావడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు కు పంపుతాం. నేరస్థులకు త్వరగా కఠిన శిక్షలు పడేలా కృషి చేస్తున్నాం.బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా కంపెంజేశన్ త్వరగా వచ్చేలా చర్యలు తీసుకున్నాం. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, నేరాలకు పాల్పడినా సొంత శాఖకు చెందిన వారైనా సరే ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానులేనని ఈ చర్య ద్వారా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పష్టం చేసింది.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

-సూర్యాపేట వన్‌టౌన్ పరిధిలో 30 నిమిషాలు కరెంట్ బంద్

భానుపురి/సూర్యాపేట టౌన్




సూర్యాపేట పట్టణంలోని 33/11 కేవీ జమ్మిగడ్డ సబ్‌స్టేషన్ లో మరమ్మతుల కారణంగా ఆగస్టు 22న ఉదయం 10:00 గంటల నుంచి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. వన్‌టౌన్ పరిధిలోని అన్ని ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని సూర్యాపేట టౌన్-1 ఏఈ కోరారు.

# పట్టణ డైరెక్టరీ ఏర్పాటుకు అధికారుల సమన్వయం

భానుపురి/సూర్యాపేట టౌన్



డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్‌లో భాగంగా సూర్యాపేట పట్టణ డైరెక్టరీ ఏర్పాటుకు అవసరమైన సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు వివిధ శాఖల అధికారులతో మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సమావేశం నిర్వహిం చారు. పట్టణంలోని విద్య, వైద్యం, రోడ్లు, భవనాలు, మున్సిపల్, సీడీపీఓ, విద్యుత్,పంచాయతీరాజ్, వ్యవసాయం తదితర శాఖలకు సంబంధించిన సదుపాయాలు, వసతులు, మౌలిక సదుపాయాల వివరాలను సేకరించి పట్టణ డైరెక్టరీని రూపొందించనున్నట్లు కమిషనర్ తెలిపారు. 2025 డిసెంబర్ 31 నాటికి ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని డైరెక్టరీని రూపొందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పట్టణంలో అందుబాటులో ఉన్న వివిధ ప్రభుత్వ, ప్రజా సదుపాయాలకు సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత శాఖల అధికారులు సకాలంలో అందించాలని కమిషనర్ కోరారు.శాఖల వారీగా సరైన సమాచారాన్ని సేకరించడం ద్వారా పట్టణ డైరెక్టరీని సమగ్రంగా రూపొందించేందుకు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగప్రసాద్, చీఫ్ ప్లానింగ్ ఎస్.ఓ. రామారావు, రాజేష్, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ ఈఈ, డిపీఓ సోమయ్య, టౌన్ ప్లానింగ్ సిబ్బంది అఖిల్ రెడ్డి, శివాజీ, సెక్షన్ క్లర్క్ గోపారపు రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ బోనాల పండుగకు రండి..

- మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని ఆహ్వానించిన కమిటీ సభ్యులు.

భానుపురి/సూర్యాపేట టౌన్



ఈనెల 30న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో నిర్వహించనున్న శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగకు హాజరుకావాలని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు.

# సూర్యాపేటలో ప్రైవేట్ ఉపాధ్యాయుల శాంతియుత నిరసన ర్యాలీ



భానుపురి/సూర్యాపేట టౌన్

నల్లగొండ జిల్లా కొండమల్లెపల్లి గ్రామంలోని నాగార్జున పాఠశాల ప్రిన్సిపల్ రూపారెడ్డి దారుణ హత్యకు గురి కావడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆమె ఆత్మకు శాంతి కలుగాలని కోరుతూ యునైటెడ్ ట్రస్మా, తెలంగాణ ప్రైవేట్ టీచర్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన ఆద్వర్యంలో శుక్రవారం 2వేల మంది ఉపాద్యాయులు, ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్, కరస్పాండెంట్లు పట్టణంలోని ప్రధాన వీధుల గుండా శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువదని అలాంటి గురువును దారుణంగా హత్య చేయడం దారుణ మన్నారు. ఏ గురువైనా విద్యార్థులను మంచిగా ఉండమని చెబుతారు తప్ప చెడిపోమ్మని కాదన్నారు. తమ నుంచి విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థులు గంజాయికి బానిసై, మాదకద్రవ్యాలకు అలవాటు పడి చెడు ప్రవర్తనతో ఉంటే మందలించడం రూపారెడ్డి తప్పా అని ప్రశ్నించారు. స్వాతంత్ర్య భారతదేశంలో టీచర్లకు రక్షణ, కఠిన చట్టాలు లేక పోవడం దారుణమన్నారు. ప్రభుత్వాలు స్పందించి నవతరాన్ని తయారు చేసే ఉపాధ్యాయులకు రక్షణ కల్పించడంతో పాటు వారి కోసం కఠిన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ఏది చెప్పినా అది మన మంచి కోసమే అని విద్యార్థులు గ్రహించాలని అప్పుడే వారు మంచి పౌరులుగా సమాజంలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ట్రస్మా ప్రతినిధులు త్రివేణి హరి, ఆర్.ప్రకాష్రెడ్డి, పగడాల ఉపేందర్రెడ్డి, రామసాని శ్రీనివాసనాయుడు, ఖమ్మంపాటి భిక్షపతి, గాలి రమేష్, మారం లింగారెడ్డి, వెంపటి అజయ్కుమార్, తీగల ఉపేందర్రావు, టీపీటీఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహారావు, గౌరవాధ్యక్షులు సోమరాజు, ఉపాధ్యక్షులు బాలక్రిష్ణ, రాజశేఖర్ లతో పాటు పెద్ద ఎత్తున ప్రైవేట్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.




# వినియోగదారుల మన్ననలు పొందాలి



భానుపురి /సూర్యాపేట టౌన్

నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతన రెస్టారెంట్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహార నాణ్యతతో పాటు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల అభిరుచులకు అనుగుణంగా రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కరీం, రాపర్తి నాగరాజు, అయూబ్ ఖాన్, పందిరి మల్లేష్, కుందమల్ల శేఖర్, రాజు, మనోజ్, అప్సర్, కిరణ్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# రూ. 1,73,216 తో అమ్మవారికి అలంకరణ

భానుపురి/మద్దిరాల

మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలోని శివరామ క్షేత్రం నందు శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం రూ. 1,73,216 నగదుతో అమ్మవారిని ధనలక్ష్మిగా అలంకరించి మంగళ నీరాజనాలు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.





## శక్తి స్కీం నిర్ణయాలను అమలు చేయకుండా సహకరించాలి



**భానుపురి/సూర్యాపేట టౌన్**

మాజీ మంత్రి గుంట కండ్ల జగదీష్ రెడ్డి ని శుక్రవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ క్యాంపు కార్యాలయంలో కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తమకు చేస్తున్న అన్యాయంపై పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి పాలిటెక్నిక్ విద్యార్థులకు అన్యాయం జరిగే విధంగా తీసుకున్న శక్తి స్కీం నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకుని.. విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు తమ పక్షాన పోరాడి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు.

## వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలకు పట్టుచీరల బహుమతి



**భానుపురి/సూర్యాపేట టౌన్**

సూర్యాపేట శ్రీ రాఘవేంద్ర మొబైల్స్ అధినేత యర్రమల్ల ప్రసాద్ , సంగీత దంపతులు శ్రావణ మాసంలో ఎంతో విశేషమైన వరలక్ష్మి వ్రతం సందర్భంగా మహిళలకు పట్టు చీరలు బహుమతి గా ఇచ్చి ఆధ్యాత్మికతను యినుమడింప జేశారు. శ్రావణ 2 వ శుక్రవారం సందర్భంగా మొబైల్ వినియోగ దారులకు లక్కీ కూపన్లు అందజేయగా డ్రాలో ప్రథమ బహుమతి బెలిదే మౌనిక,ద్వితీయ బహుమతి ప్రజాపతి ఇందిర, తృతీయ బహుమతి సోమగాని స్రవంతి లు గెలుపొందగా శ్రావణ మాస సారే గా పట్టుచీర తో పాటు పసుపు,కుంకుమలు,గాజులు అందజేశారు. ఈ సందర్భముగా యజమాని ఎర్ర మళ్ళ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణ మాసం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం రోజున మహిళల పట్టు చీరల డ్రా ను పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి ఉప్పల శ్రవణ్ కుమార్ తీయగా శ్రీ వాసవి సేవాసమితి కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సరయు, సాకేత్, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు..



## వైభవంగా వరలక్ష్మి పూజలు



**కట్టంగూర్, ఆగస్టు 21:** జిల్లాలో ప్రసిద్ధి చెందిన మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో కొలువై ఉన్న దుర్గామాత ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి పూజలు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ, అశ్విన్ శర్మల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రత పర్వదినం సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు.



మహిళలు అమ్మవారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. శ్రీ చక్ర సహిత దుర్గాదేవి కుంకుమార్చన, వరలక్ష్మి పూజలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇల్లెందుల మణెమ్మ, ఇల్లందుల సంధ్య, బండారు నాగమ్మ, గుండు రూపా,పోగుల పూలమ్మ, చిత్తలూరి ఇందిరా, అయితగొని సునీత, అలివేలు, అనూష జానమ్మ, మహేశ్వరి తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశము లో పాల్గొన్న పటేల్

**భానుపురి/సూర్యాపేట రూరల్**

సూర్యాపేట మండలం దాస్ తండా గ్రామంలో వాంకుడోత్ రవి నాయక్, స్వరాజ్యం ల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొని నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో అభినందనీయమని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలునాయక్, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## గుణాత్మక విద్యా ప్రమాణాలను పెంపొందించాలి

**-డిఈవో పి. సుసింధర్ రావు**

**కట్టంగూర్, ఆగస్టు 21:**

విద్యార్థుల్లో గుణాత్మక విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు అంకిత భావం తో పనిచేసి ప్రభుత్వం పాఠశాలల ప్రతిష్ట ను పెంచేలా కంకణ బద్దులు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. సుసింధర్ రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలలతో పాటు కేజీబీవీలలో అమలవుతున్న ప్రత్యేక అభ్యసన అభివృద్ధి కార్యక్రమం ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని, వారు నేర్చుకున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించేందుకు డీఈఓ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 9వ తరగతి గదిని సందర్శించిన ఆయన విద్యార్థులతో మాట్లాడి గణితంలోని చతుర్విధ ప్రక్రియలపై వారి సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు ఇప్పటివరకు నేర్చుకున్న అంశాల గురించి ప్రశ్నలు అడిగి వారి అభ్యసన స్థాయిని తెలుసుకున్నారు. 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు తరగతి స్థాయికి అనుగుణంగా కనీస అభ్యసన సామర్థ్యాలను తప్పనిసరిగా సాధించేలా బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంపొందించేందుకు అమలవుతున్న కార్యక్రమాన్ని ఉపాధ్యాయులందరూ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. రానున్న పది రోజుల్లో విద్యార్థులందరూ ధారాళంగా చదవడం, చదివిన విషయాన్ని అర్థం చేసుకుని రాయడం, గణితంలోని చతుర్విధ ప్రక్రియలను సులువుగా చేయగలిగే సామ ర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులందరూ ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని డీఈఓ సూచించారు. విద్యా ర్థుల్లో గుణాత్మక విద్యా ప్రమాణాలను పెంపొందిం చేందుకు ఉపాధ్యాయులందరూ సమన్వ యంతో, కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఈ ఆకస్మిక తనిఖీలో మండల విద్యాధికారి అంబటి అంజయ్య, కేజీబీవీ ప్రత్యేక అధికారి నీలాంబరి తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు పోలీసుల ఆధ్వర్యంలో 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం

**భానుపురి/ ఆలేరు :**


యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 20న ఆలేరు పోలీస్ సిబ్బంది నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా తరలింపు/నిల్వకు సంబంధించిన సుమారు 60 బస్తాల పిడిఎస్ బియ్యం, మొత్తం 30 క్వింటాళ్ల బరువుతో స్వాధీనం చేసుకున్నట్లు ఆలేరు స్టేషన్ హౌస్ ఇంచార్జ్ ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ పిడిఎస్ బియ్యానికి సంబంధించి గుగులోత్ శంకర్ ( 35) తో పాటు,స్వాధీనం చేసుకున్న పిడిఎస్ బియ్యాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం సంబంధిత అధికారులకు అప్పగించే ప్రక్రియ చేపట్టారు. పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, తరలించడం లేదా బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆలేరు స్టేషన్ హౌస్ ఇంచార్జ్ ఉదయ్ కిరణ్ హెచ్చరించారు.



## నాగార్జునసాగర్ జలాశయంలో క్రమంగా పెరుగుతున్న నీటిమట్టం

**భానుపురి/ నాగార్జునసాగర్ టౌన్:**

నాగార్జునసాగర్ జలాశయంలోకి నీరు చేరుతుండటంతో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తి ద్వారా నీరు సాగర్ జలాశయంలోకి వస్తోంది. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం నీటిమట్టం 531.80 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.4 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 171.4844 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులోకి 55,278 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా, ఎస్ఎల్‌బీసీ ద్వారా 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం, కుడి, ఎడమ కాలువలకు నీటి విడుదలను నిలిపివేశారు. మరోవైపు సాగర్ ఆయకట్టు రైతుల్లో సాగునీటి విడుదలపై అయోమయం కొనసాగుతోంది. జలాశయంలోకి నీరు వచ్చి చేరుతున్నప్పటికీ పంటలకు సాగునీటిని ఎప్పుడు విడుదల చేస్తారనే దానిపై స్పష్టత లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగునీటి విడుదలపై అధికారులు స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సాగు కీలక దశలో ఉన్నందున సకాలంలో నీరు అందకపోతే రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టులో నీటి నిల్వ క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో సాగర్ ఆయకట్టుకు సాగునీటి విడుదలపై ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయకట్టు రైతాంగం కోరుతోంది.



## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

**భానుపురి/ నల్గొండ :**

ప్రభుత్వ విద్యాసంస్థలతో పాటు ప్రైవేట్ స్కూళ్లకు వస్తోన్న పిల్లలకు ఆధునిక, సాంకేతిక విద్యను అందుబాటులోకి తెచ్చి వారికి ఉన్నతమైన భవిష్యత్తును అందించే లక్ష్యంతో ముందుకు సాగుతోన్న సమాజ నిర్మాతలైన ఉపాధ్యాయులపై దాడులు, చివరికి విద్యార్థులే ఏకంగా ప్రిన్సిపాల్ ను హత్య చేసే స్థాయికి నైతిక విలువలు పడిపోవడం ఆందోళన కరమని ట్రస్మా జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, శ్రీ రామకవచం నాగరాజు, వంగాల నిరంజన్ రెడ్డి, మారుతి అమరేందర్ రెడ్డి, వరప్రసాద్ లు అన్నారు. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో నాగార్జున గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యను నిరసిస్తూ శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో ట్రస్మా, రస్మా ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్ ఎస్పీ క్యాంప్ నుంచి రాజీవ్ చౌక్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు సంతాప ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో, డీఎస్పీ, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లకు వినతిపత్రాలు అందజేశారు. మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల నుంచి సుమారు 1500 మంది ఉపాధ్యాయులు ర్యాలీకి హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రస్మా, రస్మా నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం విద్యార్థుల్లో నేర ప్రవృత్తికి కారణాలను విశ్లేషించి ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో సైకాలజిస్ట్ లను ఏర్పాటు చేయాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు విద్యార్థులు వినియోగించకుండా కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయులపై దాడులకు దిగే సంస్కృతి పెరిగితే సమాజ మనుగడకే ప్రమాదమన్నారు. రూపా రెడ్డిని 27 సార్లు కత్తితో పొడిచి దారుణంగా హతమార్చడం బాధాకరమని... ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ, గ్రంథాలయ ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, కందాల శ్రీనివాస చారి, కేకే జయరాజన్, ఓరుగంటి శ్యాంసుందర్, శ్రీపతి శ్రీనివాస్, పెంట రాజు, శ్రీనివాస్ రెడ్డి, కందుల మధుసూదన్ రెడ్డి, రియాజ్ మోహినుద్దీన్, బాణాల రాంరెడ్డి, సైదులు, సోమయ్య, శ్రీధర్ రెడ్డి, నీలిమ, చంద్రకళ, ఉమ, అనిత, శ్రీకాంత్, వెంకట్, నర్సిరెడ్డి, చార్లెస్, ఖలీం, సురేందర్ రెడ్డి, పరమేశ్, అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.